

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 173 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 24, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# యువకుడి ప్రభావం..
# దేశానికే గర్వం!




• దేశ రాజకీయా పార్టీలు బిత్తరపోతున్నాయి • రాజకీయాల్లో రారాజు అభిజీత్ దీప్కే • కాక్రోచ్ జనతా పార్టీకి పెరుగుతున్న ఆదరణ • దేశ రాజకీయాలపై తిరగబడుతున్న యువత • ప్రత్యామ్నాయ మార్గంవైపు దేశ ప్రజల చూపు • ఇంస్టాగ్రామ్ ను ఇరగదీస్తున్న కాక్రోచ్ జనత పార్టీ • దేశ రాజకీయాలపై విరక్తి చెందుతున్న యువత • కడుపేదరికానికి చేరువవుతున్న చిన్నారులు • బొద్దింక జనతా పార్టీ నిర్మాణం పెను సంచలనం • రాజకీయ వర్గాలను కుదిపేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ • యువత ఆలోచనలను ఒక్కసారిగా తన వైపు తిప్పుకున్నారు • కాక్రోచ్ జనత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిజీత్ దీప్కే • తక్కువ పోస్టులతో ఎక్కువ ఫాలోవర్స్ ను సంపాదించి చరిత్ర సృష్టించారు • డాక్టర్ బరిగెల శివ





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజా వేధింపులు ఎక్కువైతే రాజకీయ పార్టీలపై ప్రజా తిరుగుబాటు మొదలవుతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. దేశంలో దినదినానికి పెరిగిపోతున్న రాజకీయాల పరిణామాల వల్ల దేశ ప్రజలు కొత్త రాజకీయాల వైపు మొగ్గు చూపుతున్నారని స్పష్టం చేశారు.ప్రజల ఆలోచనలను ప్రజల జీవన విధానాన్ని ప్రజల మాన ప్రానా రక్షణకు ఏమాత్రం గౌరవం ఇవ్వని రాజకీయ పార్టీలను తరిమికొట్టాలనే రీతిగా దేశంలో బొద్దింక జనతా పార్టీ ప్రారంభించబడిన విధానం చరిత్రలను తిరగరాస్తుందని గుర్తు చేశారు.జాతీయ ఎన్నికల కమిషన్ ద్వారా అనుమతులు పొందుకోనప్పటికిని దేశ యువతలో ఒక్కసారిగా పెను సంచలనమైన తిరుగుబాటును తీసుకొచ్చిందని గర్వంగా చెప్పారు.భారతీయ జనతా పార్టీ ప్రారంభించినప్పటి నుండి అధికారిక పార్టీ ఇంస్టాగ్రామ్ అకౌంట్లో 18.400కు పైగా పోస్టులు పెట్టబడగా బిజెపి పార్టీకి 8.7 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారని గుర్తు చేశారు.అదే సందర్భంలో బొద్దింక జనతా పార్టీ కేవలం 58 పోస్టులకే 11.2 మిలియన్ ఫాలోవర్లను సాధించి ఇంస్టాగ్రామ్ రికార్డులను కుండబద్దలు కొట్టారని వివరించారు.ఒక సాధారణ యువకుడు దేశ రాజకీయాలను ఒక్కసారిగా శాసించే విధంగా ఇన్ స్టాగ్రామ్ ఆధారంగా పార్టీని ఏర్పాటు చేసి దేశ యువతకు దేశ రాజకీయాల పట్ల ప్రస్తుతం దేశంలో జరుగుతున్న గడ్డుకాలాలను స్పష్టంగా వివరిస్తుండడంతో దేశ యువత అంతా ఒక్కసారిగా అభిజీత్ దీప్కే పై బలమైన విశ్వాసాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.79సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంత తక్కువ కాలంలో మిలియన్ల కొద్ది యువకులను ఆకర్షించగలిగిన యువకుని సాహసం అత్యద్భుతమని కొనియాడారు.సంవత్సరాల తరబడి రాజకీయాల్లో ఉంటూ దేశాన్ని పాలిస్తున్న పేరుమోసిన రాజకీయ పార్టీలు సాధించలేని

- మిగతా 2లో..

## ఏఐ కాప్ రైటర్... యాప్‌ను ఆవిష్కరించిన సజ్జనార్

'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు

అందుబాటులోకి కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్

10కి పైగా భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం

6



## గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు..

## తెలంగాణ కేబినెట్ ఆమోదం

కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం భేటీ

తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు కేబినెట్ పచ్చజెండా



3

## తెలుగు రాష్ట్రాల్లో గాలివాన బీభత్సం.. ముగ్గురి మృతి

7

ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం

## భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర కీలకం: కేటీఆర్

ఐసీఏఐ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్

చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచన

సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని ఆకాంక్ష



6




## "పంజా" విసిరితే పుట్టగతులుండవు

ఆదర్శవంతులను అపనిందల పాలు చేసే కుట్రలు మానాలి.

నిరంతర కష్టబోతులపై నిలువెత్తు కుట్రలు సహించేది లేదు.

ఒకే ఒక్క కమిటీపై లెక్క లేనన్ని దుష్ప్రచారాలు.

అబద్ధపు ప్రచారాలు ఎవరి మేలు కోసం.

తెలుగు విభాగంపై పదేపదే వార్తలు రాస్తున్న అజ్ఞాత శక్తి ఎవరు.

ఎవరు పసిగడతలేరని అనుకోవడం మూర్ఖత్వం.

త్వరలో అసాంఘిక శక్తుల బండారం బయటపడబోతోంది.

డి ఆర్ పంజాల శ్రీధర్ పై దుష్ప్రచారం సహించరానిది.

6

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# బీఈడ్ ద్వితీయ సంవత్సరం పరీక్షల సవరించిన టైమ్‌టేబుల్ విడుదల


**జూన్‌లో కాకతీయ యూనివర్సిటీ బీఈడ్ పరీక్షలు**

**వరంగల్, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ బీఈడ్ ద్వితీయ సంవత్సరం ద్వితీయ సెమిస్టర్ రెగ్యులర్, ఎక్స్ మరియు ఇంప్రూవ్‌మెంట్ అభ్యర్థుల పరీక్షల సవరించిన టైమ్‌టేబుల్‌ను పరీక్షల నియంత్రణాధికారి కార్యాలయం విడుదల చేసింది. 2024-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ పరీక్షలు జూన్-2026 నెలలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. జూన్ 8న హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్ష, జూన్ 9న ఇన్‌క్లూజివ్ ప్రాక్టీసెస్ పరీక్ష, జూన్ 10న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జరగనుంది. జూన్ 11న గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్, క్లాస్‌రూమ్ మేనేజ్‌మెంట్ అండ్ ఆర్గనైజేషన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ ఎలెక్టివ్ పరీక్షలు నిర్వహించనున్నారు. జూన్ 12న కాంటెంపరరీ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల జాబితాను కూడా యూనివర్సిటీ ప్రకటించింది. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో పలు కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాల్లో సమయానికి హాజరుకావాలని అధికారులు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు పూర్తిగా నిషేధించబడినట్లు పరీక్షల నియంత్రణాధికారి స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులు మాస్కులు ధరించి, వ్యక్తిగత శానిటైజర్ తీసుకురావాలని సూచించారు.

# అంత్య పుష్కరాల రద్దీతో కాళేశ్వరం ఆలయ దర్శన వేళల్లో మార్పులు - ఈఓ మహేష్

**భూపాలపల్లి, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**




భక్తుల రద్దీ దృష్ట్యా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో దర్శన వేళల్లో మార్పులు చేసినట్లు ఆలయ ఈఓ మహేష్ తెలిపారు. సరస్వతి నది అంత్య పుష్కరాల సందర్భంగా భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 4 గంటల నుంచే ఆలయ తలుపులు తెరిచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే రాత్రి 11 గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేయకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేలా అన్ని చర్యలు చేపట్టామని, భద్రత, తాగునీరు, క్యూ లైన్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఈఓ పేర్కొన్నారు.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నూతన చైర్మన్‌గా చిలువేరు శ్రీనివాస్

**వరంగల్(జై భీమ్ న్యూస్)**



కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే చిలువేరు శ్రీనివాస్ (శీనన్న) వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం నూతన చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ నియామకంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం పోరాడుతూ ప్రజలకు అండగా నిలిచిన శీనన్నకు ఈ పదవి దక్కడం పట్ల పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన నాయకత్వంలో వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అడుప మహేష్ మాట్లాడుతూ, కష్టపడే కార్యకర్తలను గుర్తించి వారికి తగిన గుర్తింపు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. శీనన్నకు ప్రజల్లో ఉన్న ఆదరణ, పార్టీ పట్ల ఉన్న నిబద్ధత దృష్ట్యా ఈ బాధ్యతలు అప్పగించడం సరైన నిర్ణయమని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఎస్సీ విభాగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడానికి శీనన్న కృషి చేస్తారని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చిలువేరు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# హైదరాబాద్‌లో ఇద్దరు రౌడీషీటర్ సోదరులపై పీడీ యాక్ట్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఇద్దరు రౌడీషీటర్ సోదరులపై ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ నమోదు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. రెయిన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఒమర్ బిన్ హంజా అల్ జాబ్రి, అలీ బిన్ హంజా అల్ జాబ్రి అనే అన్నదమ్ములపై ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. గత కొంతకాలంగా ఈ సోదరులు హత్యలు, హత్యాయత్నాలు, బలవంతపు వసూళ్లు, బెదిరింపులు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని సీపీ పేర్కొన్నారు. ఆయుధాలతో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఒమర్ బిన్ హంజాపై 8 క్రిమినల్ కేసులు, అలీ బిన్ హంజాపై 7 క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని వివరించారు. గతంలో పలు కేసుల్లో అరెస్టయిన వీరు, బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా నేర కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని రెయిన్‌బజార్ పోలీసులు నివేదిక సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు సజ్జనార్ తెలిపారు. సీపీ ఆదేశాలతో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# డ్రగ్స్, రౌడీయిజంపై సీఎం విజయ్ సర్కార్ ఉక్కుపాదం

## 3 రోజుల్లో వేలాది మందిపై చర్యలు!

**తమిళనాడు(జై భీమ్ న్యూస్)**



తమిళనాడులో నేరాల నిర్మూలన,మాదకద్రవ్యాల నియంత్రణకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో గత మూడు రోజుల వ్యవధిలోనే 3,246 మంది రౌడీ షీటర్లు,419 మంది డ్రగ్స్ నేరస్తులపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ దాడుల్లో 267.756 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో నేరాలకు, మాదకద్రవ్యాల మాఫియాకు ఏమాత్రం అవకాశం ఇవ్వబోమని సీఎం విజయ్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక నిఘా బృందాలతో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. నేరస్తులపై నిరంతర పర్యవేక్షణతో పాటు చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. సీఎం విజయ్ నాయకత్వంలో తమిళనాడు పోలీసులు చేపడుతున్న ఈ దూకుడు చర్యలు రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తున్నాయని, నేరాల నియంత్రణలో ఇది కీలక ముందడుగుగా పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా, నేరరహితంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

# యువకుడి ప్రభావం దేశానికి గర్వం

మొదటి పేజీ తరువాయి

ఘనత ఒక యువకుడు ఒక ఇన్ స్టాగ్రామ్ తో సాధించగలిగాడంటే అతనిపై దేశ ప్రజలకు దేశ యువతకు అంతటి గౌరవం ఏర్పడిందని తెలిపారు.ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల మనసును గెలుచుకోవాలంటే ఏమాత్రం సాధ్యం కానీ సందర్భంలో కేవలం 58 పోస్టులతో మిలియన్ల కొద్ది యువకులను తన వైపు ఆకర్షించగలిగాడంటే అతని ప్రతిభ అతని సాంకేతిక పరిజ్ఞానం అతని శక్తి సామర్థ్యం ఎంత గొప్పదో దేశ రాజకీయాలను సంవత్సర కాలం పాటుగా పాలిస్తున్న రాజకీయ పెద్దలు పసిఘట్టాలన్నారు.అన్ని అవరోధాలను ఎదుర్కొంటూ రాజకీయ పార్టీని ఆవిర్భావం చేసుకున్న యువ నేతపై కేంద్రం చర్యలకు పాల్పడుతుందని అంతలోనే ఇన్ స్టాగ్రామ్ ను బ్లాక్ చేసినట్లుగా అభిజీత్ దీప్కే ప్రకటించడం కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను బయటపెట్టిందన్నారు.ప్రజల విశ్వాసాన్ని అత్యంత స్థాయిలో చురగొంటున్న యువకున్ని అతడు నిర్మించుకున్న రాజకీయ పార్టీని నామరూపం లేకుండా చేయాలని కుట్రలు పన్నుతున్న బిజెపికి దేశ యువత దీటైన సమాధానం ఇవ్వాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా దేశంలో ఎవరైనా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసుకునే హక్కులు ఉంటాయని అలాంటి హక్కుల్లో భాగంగానే దేశ రాజకీయాలపై పట్టున్న యువకుడు బొద్దింక జనతా పార్టీని స్థాపించుకుంటే బిజెపి తీవ్రమైన కుట్రలు చేసి పార్టీని అడ్డుకొనుటకు పార్టీ విస్తరణ జరగకుండా నిలుపుదల చేయుటకు తగినన్ని చర్యలు చేపడుతుందని బిజెపి పన్నుతున్న కుట్రల్లో భాగంగా బొద్దింక జనతా పార్టీ పూర్తి నిర్మాణం దాల్చకుండా మధ్యస్థంగా అడ్డంకులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.అధికారికంగా పార్టీ ఆవిర్భావం జరిగినట్లయితే దేశ ప్రజలకు కావలసినంత మేలు జరుగుతుందని ఇప్పటికే లక్షల కొద్ది యువత బలమైన విశ్వాసాన్ని ప్రకటిస్తున్న సందర్భంలో దేశాన్ని పాలిస్తున్న రాజకీయ పార్టీలకు స్థాయికి మించిన ఇబ్బంది ఏర్పడుతుందని కేవలం ఒక యువకుడు స్థాపించిన సోషల్ మీడియా పార్టీకి ఇంతగా భయపడే పరిస్థితిలు దేశంలో ఏర్పడడం ఇదే మొదటిసారిగా భావించాల్సి ఉంటుందన్నారు.ప్రతిపక్ష పార్టీలకు భయపడని బిజెపి కేవలం ఒక సాధారణ యువకునికి భయపడే స్థితికి అభిజీత్ తీసుకురాగలిగినాడంటే అతని గొప్పతనంతో పాటు అతడు పడిన శ్రమను గౌరవించుకోవాలన్నారు.

**దేశ ప్రజలను గోసపెడుతున్నారు..**


ప్రపంచవ్యాప్తంగా 147 దేశాలలో ప్రజలను సంతోషానికి దూరంగా ఉంచుతున్న మోడీ ప్రభుత్వం వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్టు ప్రకారం భారతదేశాన్ని 116వ స్థానానికి చేర్చారని భారత్ అత్యంత దయనీయమైన స్థితిలో ఉంటుండగా 2026 సంవత్సరాల గణాంకాల ప్రకారం భారతదేశంలోని ప్రజలు దేశ రాజకీయాల వల్ల ఏమాత్రం సంతోషంగా లేరనేది వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్టు తెలియజేస్తుందన్నారు.దేశ పరిస్థితులకు పూర్తి భిన్నంగా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేక కార్యక్రమాలను వ్యతిరేక పరిపాలనను కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రతి రాష్ట్రంలో యువత తిరుగుబాటు మొదలైందని దానికి అంతటికి ప్రధాన కారణం బిజెపి పార్టీ దేశ ప్రజలను గోసపెట్టుతున్నందునే దేశ యువత దేశ రాజకీయాలను అభిమానించాలనే ఆలోచన నుండి యూ టర్న్ తీసుకున్నారని తెలిపారు.

**మోడీని భయపెట్టిన యువకుడు..**


భారత దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తనకు తిరుగు లేదని గర్వంగా చెప్పుకునే దేశ ప్రధాని నరేంద్ర మోడీని కేవలం ఒకే ఒక యువకుడు అభిజీత్ దీప్కే భయంకరంగా భయపెట్టాడని దేశ యువత భావిస్తున్నారని తెలిపారు.అందులో భాగంగానే అభిజీత్ దీప్కే ఏర్పాటు చేసుకున్న కాక్రోచ్ జనతా పార్టీ రాజకీయ రూపురేఖలు దిద్దుకోక ముందుకే దానిపై ఉక్కుపాదం మోపుతూ అతని ఇన్స్టాగ్రామ్ ను పార్టీకి చెందిన వివిధ విధానాలను దేశ ప్రజలకు చేరవేయబడకుండా నియంత్రిస్తుండడం యువకుడికి మోడీ పూర్తిగా భయపడినాడని దేశ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.కేవలం దేశ పరిస్థితులకు పూర్తి భిన్నంగా ఏర్పాటు చేయబడ్డ కాక్రోచ్ జనతా పార్టీ,దేశ అధికార పార్టీని కాకుండా ఇతర పార్టీలను కూడా విపరీతంగా భయపెడుతుందని విశ్వాసం ప్రకటించారు.దేశ ప్రజలకు ఒక యువకుడిపై ఎంతగా విశ్వాసం పెరిగితే ఇంతలా అతన్ని అనుకరిస్తారో అభిజీత్ దీప్కేపెట్టుకున్న పార్టీ అతన్ని ఫాలో అవుతున్న అనుచరులను చూస్తుంటే దేశ రాజకీయాలు బిత్తరపోతున్నాయి అన్నారు.దేశ రాజకీయాలను శాసిస్తున్న యువకుడిని చూసి దేశ ప్రజలు గర్వపడుతున్నారని ఇదేవిధంగా దేశంలో ప్రశ్నించే తత్వం పెరుగుతూనే ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలను అణిచివేసినంత మాత్రాన,రాజకీయ పార్టీలను కృంగదీస్తున్నంతమాత్రాన దేశ యువత ఆలోచనను దారి మళ్ళీస్తామని అనుకోవడం బిజెపి పార్టీ కాలం చెల్లుబాటు అవుతున్నట్లుగా ఉందన్నారు.ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్న బిజెపి పార్టీని ఇరకాటంలో పడేసిన యువకుడి ఆలోచనలకు అండగా నిలవడమే కాకుండా దేశ పౌరులంతా దేశాన్ని కాపాడుకోవడం కోసం బలమైన శక్తిగా ఎదగడానికి సంసిద్ధులం కావాలని పిలుపునిచ్చారు.యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదనేది కాక్రోచ్ జనతా పార్టీని స్థాపించిన యువకుడి గొప్పతనం గూర్చి ప్రపంచం గర్విస్తుందని మరొక్కసారి అభినందించారు.

# గ్రామ సభ నిర్వహణలో నిబంధనలు తప్పనిసరి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



గ్రామ సభలు ప్రజాస్వామ్యానికి పునాది అని, వాటి నిర్వహణలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018లో పేర్కొన్న నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని జై భీమ్ టీవీ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. గ్రామ సభ నిర్వహణకు కనీసం 7 రోజుల ముందుగానే గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వాలని, డప్పు చాటింపు, నోటీసు బోర్డులు, మైక్ ప్రకటనల ద్వారా సభ వివరాలు తెలియజేయడం గ్రామ పంచాయతీ కార్యదర్శి బాధ్యత అని ఆయన తెలిపారు. గ్రామ సభ అజెండాను కూడా ముందుగానే ప్రజలకు వెల్లడించాలని సూచించారు. గత గ్రామ సభల్లో ఆమోదించిన తీర్మానాలు, వాటి అమలు పురోగతి నివేదిక (ూూ=) ప్రజల ముందుంచడం తప్పనిసరి అని డాక్టర్ బరిగెల శివ అన్నారు. తీర్మానాలను పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రదర్శించడంతో పాటు, గ్రామ సభలో చదివి వినిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. అలాగే గ్రామ సభకు హాజరయ్యే ప్రజలకు టెంట్, కుర్చీలు, తాగునీరు, మైక్ సిస్టమ్, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలు ఎండలో లేదా అసౌకర్యంగా నిలబడి సమావేశం వినాల్సిన పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. గ్రామ సభల నిర్వహణలో నోటీసు ఇవ్వకపోవడం, తీర్మానాలు వెల్లడించకపోవడం, సౌకర్యాలు కల్పించకపోవడం వంటి అంశాలు చట్ట ఉల్లంఘనలుగా పరిగణించబడతాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రజలు ఫోటోలు, వీడియోలు సేకరించి వీూణూ, ఖూూ, జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. "గ్రామ సభ ప్రజల హక్కు. గ్రామ అభివృద్ధి, నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలుపై ప్రశ్నించే పూర్తి అధికారం ప్రతి పౌరుడికి ఉంది. అధికారులు చట్టబద్ధంగా, పారదర్శకంగా వ్యవహరించాలి" అని డాక్టర్ బరిగెల శివ స్పష్టం చేశారు.




# విద్యార్థుల ఆత్మీయ స్నేహ సమ్మేళనం ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు

**జనగామ(జై భీమ్ న్యూస్)**

2010-11 విద్యా సంవత్సరానికి చెందిన ూూజ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ స్నేహ సమ్మేళనం ఆదివారం (24-05-2026)న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమం శ్రీవాణి గురుకుల విద్యాలయం, స్టేషన్ ఘన్‌పూర్, జిల్లా జనగామలో జరగనుంది. పాఠశాల విద్య పూర్తి చేసి దాదాపు పదిహేనేళ్లు గడిచిన నేపథ్యంలో, ఒకే వేదికపై పాత మిత్రులు,సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు ఈ స్నేహ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్యా ప్రస్థానం, ఉద్యోగ జీవితం, సామాజిక సేవా కార్యక్రమాలు, వ్యక్తిగత విజయాలను పరస్పరం పంచుకోనున్నారు. అలాగే పాఠశాల రోజుల మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. "స్నేహం కాలంతో మారదు... జ్ఞాపకాలు చెరిగిపోవు" అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ కలయికకు 2010-11 ూూజ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ 23-మే-2026(జై భీమ్ న్యూస్)**

దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకు?' అని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' (ధనిక, ఉన్నత శ్రేణి) పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈరోజు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

**తరతరాల కోటాతో వ్యవస్థ నుంచి బయటపడలేం!**

విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉంది' అని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది.

**చివరి వ్యక్తికి అందని ఫలాలు**

ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది.

**ఇంద్రా సాహ్నీ కేసు తీర్పు.. ప్రస్తుత నిబంధనలు**

1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్నీ' (మండల్ కమిషన్) కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.



## పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం




**వరంగల్, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

భారత ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మక పద్మ అవార్డులు--2027 కోసం అర్హులైన వ్యక్తుల నుంచి నామినేషన్లు, సిఫార్సులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. గణతంత్ర దినోత్సవం--2027 సందర్భంగా ప్రకటించనున్న పద్మ అవార్డుల కోసం కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ దరఖాస్తులను కోరిందని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా ప్రజా సంబంధాల అధికారికి లేఖ ద్వారా సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన వ్యక్తుల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులు, సిఫార్సులు మరియు సిటేషన్‌లను 2026 జూన్ 30లోపు పంపించాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు సంబంధించిన పూర్తి వివరాలు ఖఝుతీసం. స్త్రశీజ. ఱఅలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## పదోన్నతులతో బాధ్యతలు కూడా పెరుగుతాయి : సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, 23 మే 2926 (జై భీమ్ న్యూస్)**

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిటీ ఆర్మడ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన బి. రాజేందర్ ప్రసాద్, కే. రమణ చారి శనివారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సీపీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా పదోన్నతి చిహ్నాలను యూనిఫారంపై అలంకరించారు.

## పోలీస్ క్రీడాకారులను అభినందించిన డీజీపీ సి.వి. ఆనంద్



**హైద్రాబాద్, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఈ నెల 9 నుంచి 13 వరకు నిర్వహించిన '2వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ 2025-26'లో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ క్రీడాకారులను డీజీపీ సీ.వి. ఆనంద్ అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ పోలీస్ క్రీడాకారులు ఒక స్వర్ణం, నాలుగు రజతాలు, ఏడు కాంస్యాలతో మొత్తం 12 పతకాలు సాధించి రాష్ట్రానికి కీర్తి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో విజేతలుగా నిలిచిన క్రీడా బృందం శుక్రవారం డీజీపీని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా డీజీపీ విజేతలను ప్రత్యేకంగా అభినందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. క్రీడల్లో తెలంగాణ పోలీసుల ప్రతిభ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో నిర్వహించిన 'ఇండియా ఓపెన్ షూటింగ్ కాంపిటీషన్'లో మాస్టర్స్ కేటగిరి రైఫిల్ అండ్ పిస్టల్ విభాగంలో కాంస్య పతకం సాధించిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఇన్స్పెక్టర్ బి. జేమ్స్ బాబు కూడా డీజీపీని కలిశారు. ఈ కార్యక్రమంలో ఐజీపీ స్పోర్ట్స్ డాక్టర్ గజరావు భూపాల్, క్లస్టర్ టీమ్ మేనేజర్ మరియు డీసీపీ జి. నరసింహారెడ్డి, తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ ఆఫీసర్ మరియు డీఎస్పీ డాక్టర్ ఆర్.వి. రామారావు, 13వ బెటాలియన్ టీజీఎస్పీ ఆర్ఎస్ఐ, టేబుల్ టెన్నిస్ కోచ్ ఎ. అశోక్ పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలి : ఆరేగంటి నాగరాజు గౌడ్

**హన్మకొండ, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**



త్వరలో జరగనున్న కేంద్ర మంత్రివర్గ విస్తరణలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేయూ పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి, ఆత్మగౌరవ పోరాటంలో గెలిచిన నాయకుడు ఈటల రాజేందర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడైన ఈటల రాజేందర్‌కు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## కేయూ ఎంబీఏ పరీక్షల టైం టేబుల్ విడుదల




**హన్మకొండ, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎంబీఏ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, ఇంప్రూవ్‌మెంట్, ఎక్స్ విద్యార్థుల పరీక్షల టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అసిం ఇక్బాల్ విడుదల చేశారు. విడుదల చేసిన ప్రకటన ప్రకారం పరీక్షలు జూన్ 8 నుంచి ప్రారంభమై జూన్ 20 వరకు కొనసాగనున్నాయి. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు.. తెలంగాణ కేబినెట్ ఆమోదం

**కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు**

**రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం భేటీ**

**తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు కేబినెట్ పచ్చజెండా**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

గోదావరి పుష్కరాల కోసం రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సంబంధిత పనుల కోసం నిధుల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని కేబినెట్ నిర్ణయించింది. అసోం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్ స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది.

## మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతి రెడ్డి**

**హైద్రాబాద్, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ రైస్ మిల్లర్లు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, బకాయిల చెల్లింపుల ఆలస్యం, నిల్వ సమస్యలు, రవాణా ఖర్చుల పెరుగుదలతో మిల్లర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు లక్ష్యాన్ని పెట్టుకుని వేల సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ, రైస్ మిల్లర్లకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. రైతుల నుంచి వరి కొనుగోలు వేగం పెరగడంతో మిల్లింగ్ సామర్థ్యంపై తీవ్ర ఒత్తిడి ఏర్పడిందన్నారు. మరోవైపు వరి కొనుగోళ్లలో ఆలస్యం జరిగితే రైతులతో పాటు మిల్లర్లపై కూడా ప్రభావం పడుతుందని తెలిపారు. నేడు జరగనున్న కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహా కేబినెట్ మంత్రులు మిల్లర్ల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకోవాలని గణపతి రెడ్డి కోరారు. మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీతో పాటు వాటిపై విధించిన వడ్డీలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, నిల్వ సదుపాయాలు పెంచాలని, మిల్లర్లకు సబ్సిడీలు అందించాలని కోరారు. సీఎంఆర్ విధానంలో మార్పులు చేయాలని కూడా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ములుగులో అంగన్‌వాడీ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్

**జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత**

**ములుగు, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**



మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసీడీఎస్ పథకంలో ములుగు జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కమిషనరేట్ నుంచి అందిన సూచనల ప్రకారం ఈ నియామకాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ అనుమతితో త్వరలోనే అధికారిక నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో గ్రామ పరిధిలో, నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో గ్రామ పంచాయతీ పరిధిలో, మున్సిపాలిటీ ప్రాంతాల్లో సంబంధిత వార్డు పరిధిలో నివాసి అయి ఉండాలని తెలిపారు. అంగన్‌వాడీ హెల్పర్ల పోస్టుల విషయంలో ఇంటర్మీడియట్ చదివిన వారు అందుబాటులో లేకపోతే పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కులం, నివాసం, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. వితంతువులు, దివ్యాంగ మహిళలకు సంబంధిత ధ్రువపత్రాల ఆధారంగా వెయిటేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అర్హులైన మహిళలు త్వరలో విడుదలయ్యే నోటిఫికేషన్‌ను గమనించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem
సామాన్యుడి ఆయుధంగా

# భూముల మార్కెట్ విలువల సవరణను వేగవంతంగా పూర్తి చేయాలి

సీసీఎల్ఏ డి.ఎస్. లోకేష్ కుమార్






**హన్మకొండ, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ)లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మార్కెట్ విలువల సవరణ పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఈ నెల 28వ తేదీ నాటికి మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయ విధానంలో మార్కెట్ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గడువులోగా నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లాలో భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సవరణలు చేపడతామని పేర్కొన్నారు.

# పద్మ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద


**వరంగల్, 23 మే 2026(జై భీమ్ న్యూస్)**



భారత ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్ఠాత్మక పద్మ అవార్డులు--2027 కోసం అర్హులైన వ్యక్తుల నుంచి నామినేషన్లు, సిఫార్సులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. 2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న పద్మ అవార్డుల కోసం అర్హులైన వ్యక్తుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను ప్రశంసాపత్రాలతో కలిసి 2026 జూన్ 30లోగా సమర్పించాలని సూచించారు. ఈ విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని కోరారు. గణతంత్ర దినోత్సవం--2027 సందర్భంగా ప్రకటించనున్న పద్మ అవార్డుల కోసం కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వ్యక్తుల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని పేర్కొన్నారు. దరఖాస్తుల సమర్పణకు సంబంధించిన పూర్తి వివరాలు ఖఖుతీసం.ప్రశీజ.ఱఅలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు

**హైద్రాబాద్, 23 మే 2026(జై భీమ్ న్యూస్)**




తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ శిబిరాలు ఈ నెల 22 నుంచి 25 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపింది. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. శిబిరాల్లో ప్రధానంగా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, క్షయ, హెచ్ఐవీ తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నారు. శిబిరాల్లో అందుబాటులో ఉండే పరీక్షల్లో ఫాస్ట్ బ్లడ్ షుగర్ పరీక్ష, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, బ్లడ్ గ్రూప్, హీమోగ్లోబిన్ పరీక్షలు, హెచ్ఐవీ సంబంధిత వైద్య పరీక్షలు ఉంటాయని అధికారులు తెలిపారు. అలాగే అవసరమైన వారికి వైద్య సలహాలు, సంబంధిత పత్రాల పరిశీలన, తదుపరి చికిత్సల కోసం మార్గదర్శకాలు అందించనున్నట్లు వెల్లడించారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలి







డీఎంహెచ్‌వో డాక్టర్ బి. సాంబశివరావు

**వరంగల్, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య లక్ష్యాలను పూర్తి చేసేందుకు వైద్య సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు సూచించారు. శనివారం వరంగల్‌లోని ఐఎంఏ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో వరంగల్ జిల్లాను అన్ని విభాగాల్లో ముందంజలో ఉంచాలని కోరారు. ప్రత్యేకంగా టీబీ ముక్తి అభియాన్ కార్యక్రమం కింద క్షేత్రస్థాయిలో విస్తృతంగా ఎక్స్‌రే క్యాంపులు నిర్వహించి జిల్లాను ముందంజలో నిలపాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం కింద గర్భిణీ స్త్రీలను గుర్తించి నమోదు చేయడం, జాతీయ వ్యాధి నిరోధక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎండాకాలంలో వడగాలుల ప్రభావంతో ఎవరూ వడదెబ్బకు గురికాకుండా గ్రామాలు, పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ.. పుట్టిన శిశువుల నుంచి 16 ఏళ్ల వయస్సు గల పిల్లలు, గర్భిణీ స్త్రీలకు అవసరమైన వ్యాక్సినేషన్ పూర్తిగా అందించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తాదర్ అహ్మద్ మాట్లాడుతూ.. సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ కోసం లక్షిత ప్రజలను స్క్రీనింగ్ చేసి, చికిత్సలు అందించాలని సూచించారు. ప్రతి రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. క్షయ నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ్ జోషి మాట్లాడుతూ.. హైరిస్క్ గ్రామాల్లో టీబీ స్క్రీనింగ్ పూర్తి చేసి, బాధితులకు తగిన చికిత్సలు అందించాలని కోరారు. మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ.. ప్రతి గర్భిణీని సమయానుకూలంగా నమోదు చేసి అవసరమైన సేవలు అందించడంతో పాటు సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి రజిని మాట్లాడుతూ.. మలేరియా, డెంగీ కేసులు నమోదు కాకుండా ప్రజల్లో దోమల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే వైద్యులు, పల్లె దవాఖాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో అరుదైన "మే పుష్పం" ఆకట్టుకుంటోంది

**హన్మకొండ, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**




హనుమకొండలోని వడ్డేపల్లి పరిధి శ్యామల దుర్గాదాస్ కాలనీలో ప్రకృతి ప్రేమికులు నల్లాని వసుధ--శ్రీనివాస్ ఇంటి ఆవరణలో అరుదైన "మే పుష్పం" వికసించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎర్రటి బంతిలా కనిపించే ఈ పుష్పాన్ని "ఫుట్‌బాల్ లిల్లీ" లేదా "బ్లడ్ లిల్లీ" అని పిలుస్తారు. సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే పూసే ఈ అరుదైన పుష్పం ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉన్న సమయంలో వికసించడం దీని ప్రత్యేకత. ఒకసారి నాటిన దుంప ఎన్నో సంవత్సరాలు జీవిస్తూ ప్రతి ఏడాది పుష్పాలను అందిస్తుందని, దుంప వయస్సు పెరిగే కొద్దీ పుష్ప పరిమాణం కూడా పెరుగుతూ మరింత అందంగా వికసిస్తుందని ప్రకృతి ప్రేమికులు తెలిపారు. పచ్చని చెట్లు, పూల మొక్కలు, అలంకార వృక్షాలతో ఇంటి చుట్టూ సహజసిద్ధమైన వాతావరణాన్ని సృష్టించడం నల్లాని వసుధ--శ్రీనివాస్ ప్రత్యేకతగా స్థానికులు పేర్కొంటున్నారు. పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తూ ఇంటి ఆవరణనే చిన్న ఉద్యానవనంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ప్రస్తుతం ఈ అరుదైన "మే పుష్పం"ను చూసేందుకు కాలనీవాసులు, ప్రకృతి ప్రేమికులు ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ పచ్చదనాన్ని పరిరక్షిస్తున్న నల్లాని వసుధ--శ్రీనివాస్ కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభినందిస్తున్నారు.

# కాకతీయ యూనివర్సిటీ పీజీ పరీక్షల సవరించిన టైమ్‌టేబుల్ విడుదల

**వరంగల్, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పీజీ (నాన్-ప్రొఫెషనల్) రెండో సంవత్సరం రెండో సెమిస్టర్ రెగ్యులర్, ఎక్స్‌టర్నల్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు సంబంధించిన సవరించిన టైమ్‌టేబుల్‌ను పరీక్షల నియంత్రణాధికారి కార్యాలయం విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 2026 నెలలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎం.ఏ., ఎం.ఎస్సీ., ఎం.కాం., ఎంటీఎం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంహెచ్ఆర్ఎం తదితర కోర్సులకు చెందిన పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్షల షెడ్యూల్ ప్రకారం జూన్ 8న మొదటి పేపర్, జూన్ 10న రెండో పేపర్, జూన్ 12న మూడో పేపర్, జూన్ 15న నాల్గో పేపర్, జూన్ 17న ఐదో పేపర్, జూన్ 19న ఆరో పేపర్ పరీక్షలు నిర్వహించనున్నారు. టైమ్‌టేబుల్‌లో ఏవైనా తప్పులు లేదా క్లాష్‌లు ఉన్నట్లయితే వెంటనే పరీక్షల నియంత్రణాధికారికి సమాచారం అందించాలని యూనివర్సిటీ అధికారులు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు.




# బొగత జలపాతం వద్ద పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

టూరిజం సీజన్‌లో ములుగు జిల్లాకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణంతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. శనివారం వాజేడు మండలం చీకుపల్లి గ్రామంలోని బొగత జలపాతాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పర్యాటక సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని త్రాగునీరు, మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పటిష్ట భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల సేవలు ప్రశంసనీయం : రవి కృష్ణ గౌడ్

**హసన్‌పర్తి, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో నిరంతరం కృషి చేస్తున్న విలేకరుల సేవలు ఎంతో ప్రశంసనీయమని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవి కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. శనివారం హసన్‌పర్తి మీడియా పాయింట్ ప్రతినిధులను సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విలేకరుల జీవన విధానంపై ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా పాయింట్ ఏర్పాటు చేసుకొని కలిసికట్టుగా పనిచేస్తున్న హసన్‌పర్తి మండల పత్రిక మిత్రులను అభినందించారు. సమాజంలో, ముఖ్యంగా మీడియా రంగంలో వేగంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పత్రికా మిత్రులు కూడా మార్పు చెందాలని సూచించారు. అధికార పార్టీలకు కొమ్ముకాకుండా పత్రికలు ఎప్పుడూ ప్రతిపక్ష పాత్ర పోషించాలని అన్నారు. తమ కలం ద్వారా పేద ప్రజలకు, పీడిత వర్గాలకు న్యాయం చేకూరే విధంగా అండగా నిలవాలని పత్రికా మిత్రులను కోరారు. సన్మానం పొందిన వారిలో మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శి గోల్లె రవీందర్, ఈసీ సభ్యులు జక్కుల విజయ్‌కుమార్, అనిల్ కాందారి, రామంచ మధుకర్, కనుకుంట్ల సతీష్, ఎండి వాజిద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ విలువ పెంపు, భూభారతి, హౌసింగ్, హీట్ వేవ్స్ అంశాలపై కలెక్టర్ సమీక్ష

**వరంగల్, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**




భూముల మార్కెట్ విలువ పెంపు, భూభారతి దరఖాస్తులు, హౌసింగ్, హీట్ వేవ్స్ అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమగ్ర సమీక్ష నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాలో భూముల మార్కెట్ విలువ పెంపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. సంబంధిత ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. హౌసింగ్ అంశంపై మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో హీట్ వేవ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాగునీటి సదుపాయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సేవలు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి పశుపక్షాదులను రక్షించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రీన్ షేడ్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వైవి గణేష్, డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, డీఎంహెచ్‌వో సాంబశివరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సబ్ రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్లు, జీడబ్ల్యూఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక గ్రామసభలు





**బడిబాటపై ప్రత్యేక దృష్టి.. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచాలి : ఎంపీడీవో సుమనవాణి**

**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలే పునాది అని, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని హసన్‌పర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సుమనవాణి పేర్కొన్నారు. శనివారం హసన్‌పర్తి మండల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, బడిబాట కార్యక్రమం విజయవంతం అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఏ. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమనవాణి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సెన్సస్ విధులు నిర్వహిస్తూనే బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ప్రత్యేక కార్యక్రమాలు, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. జూన్ 3న ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో హసన్‌పర్తి మండలం విశేష ప్రతిభ కనబర్చిందన్నారు. మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో 8 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయని, మిగతా పాఠశాలలు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో హసన్‌పర్తి మండలాన్ని ప్రత్యేక స్థానంలో నిలిపాయని తెలిపారు. ఈ విజయాలను గ్రామస్థాయిలో తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న జయగిరి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లును ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంఈఓ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ విద్యా సంవత్సరంలో తమ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును మరింత పెంచేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. డీఆర్డీఏ ఏపీఎం దాసరి నారాయణ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో బడిబాట కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సదుపాయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ జిల్లా ఇన్‌చార్జి సుమాదేవి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామ సంఘాలు, మహిళా సంఘాలు కూడా బడిబాట కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, రమాదేవి, రవికుమార్, రవీందర్, ప్రధానోపాధ్యాయులు, ఐఆర్‌పీలు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

# వరి, మొక్కజొన్న కొయ్యకాలు తగులబెట్టవద్దు

**రైతులకు తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సాటింపు చేయించాలని ఆదేశం**

**కరీంనగర్ జిల్లా/సైదాపూర్, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**




వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయే వరి, మొక్కజొన్న కొయ్యకాలకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి, రైతుల ఆస్తులకు తీవ్ర నష్టం జరుగుతోందని సైదాపూర్ తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ పంట అవశేషాలను తగులబెట్టవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక సాటింపు కార్యక్రమాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని తహసిల్దార్ సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై గ్రామస్థులకు వివరించాలని ఆదేశించారు. వరి, మొక్కజొన్న కొయ్యకాలను తగులబెట్టడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు, భూసారాన్ని పెంచే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నాశనం అవుతాయని ఆయన తెలిపారు. దీని ప్రభావంతో భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు భవిష్యత్తులో దిగుబడులపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అలాగే కొయ్యకాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం అధికమై ప్రజల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, కంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా పొలాల సమీపంలో ఉన్న చెట్లు, విద్యుత్ లైన్లు, పక్క పొలాలకు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. వరి పరకను ట్రాక్టర్ ద్వారా నేలలో కలపడం ద్వారా భూసారం పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పశువుల మేతగా వినియోగించడం, కంపోస్ట్ లేదా సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించడం, మష్రూమ్ పెంపకానికి వినియోగించడం, బేలర్ యంత్రాల ద్వారా సేకరించి విక్రయించడం వంటి మార్గాలు రైతులకు ఆర్థికంగా కూడా ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. వ్యవసాయ శాఖ కూడా పరక కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను ప్రోత్సహిస్తోందని, రైతులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# కోర్టుల్లో సమన్లు, వారెంట్లు ఎలక్ట్రానిక్ పద్ధతుల్లో జారీకి నిబంధనలు ఖరారు



**ఆంధ్రప్రదేశ్ 23-మే-2025 (జై భీమ్ న్యూస్)**

దేశంలో 2024 జులైలో అమల్లోకి వచ్చిన మూడు నూతన చట్టాలకు అనుగుణంగా న్యాయస్థానాల విచారణ ప్రక్రియలో సాంకేతికతను వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఏపీ ఎలక్ట్రానిక్ ప్రాసెస్సెస్ (ఇష్యుయెన్స్, సర్వీస్, ఎగ్జిక్యూషన్) రూల్స్-2025ని నోటిఫై చేసింది. హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ శుక్రవారం దీనిపై జీవో జారీ చేశారు. తద్వారా సమన్లు, వారంట్లు, వాటి అమలుకు సాంకేతికతను వినియోగించి ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఆదేశాలు జారీచేయొచ్చు. కోర్టు ద్వారా సమన్లు అందజేయడం సాధ్యంకాని పక్షంలో.. పోలీసులు, సిబ్బందితో సదరు వ్యక్తి అధికారిక మెయిల్ కు, ఇతర విధానాల ద్వారా డిజిటల్ సమన్లు పంపొచ్చు. కేస్ ఇన్ఫర్మేషన్ సిస్టం (సీఐఎస్) సాఫ్ట్వేర్ ద్వారా జిల్లా జ్యుడి షియరీ, హైకోర్టు సంబంధిత కేసుల డేటా కలెక్షన్ చేయొచ్చు.

# హసన్‌పర్తిలో రోడ్డు ప్రమాదం.. వ్యక్తికి తీవ్ర గాయాలు

**గుర్తు తెలియని యువకుడి ద్విచక్రవాహనం ఢీ సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు**




**హసన్‌పర్తి, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**


హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదంలో నయీంనగర్‌కు చెందిన కిన్నెర సుధాకర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం.. నయీంనగర్‌కు చెందిన కిన్నెర సుధాకర్ వ్యక్తిగత పనిమీద తన ద్విచక్రవాహనంపై హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌కు బయలుదేరారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న సమయంలో హనుమకొండ వైపు నుంచి అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని యువకుడు అజాగ్రత్తగా ద్విచక్రవాహనం నడుపుతూ సుధాకర్ వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సుధాకర్ కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా ఆయన కుడికాలు విరిగి బయటకు వచ్చినట్లు సమాచారం. వెంటనే స్థానికులు స్పందించి చికిత్స నిమిత్తం నగరంలోని ఆసుపత్రికి తరలించారు. బాధితుడు సుధాకర్ ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజ్ ఆధారంగా ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని యువకుడిపై కేసు నమోదు చేసినట్లు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు. సీసీ ఫుటేజ్‌లో కనిపించిన యువకుడి వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

# ఎంసీఏ పరీక్షల సవరించిన టైమ్‌టేబుల్ విడుదల

**జూన్‌లో కాకతీయ యూనివర్సిటీ పరీక్షలు**

**హన్మకొండ, 23 మే 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఎంసీఏ ద్వితీయ సంవత్సరం ద్వితీయ సెమిస్టర్ (సీబీసీఎస్) రెగ్యులర్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షల సవరించిన టైమ్‌టేబుల్‌ను పరీక్షల నియంత్రణాధికారి కార్యాలయం విడుదల చేసింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ పరీక్షలు జూన్ నెలలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు. జూన్ 8న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఊ×4) పరీక్ష జరగనుండగా, జూన్ 10న ఫౌండేషన్స్ ఆఫ్ బ్లాక్‌చైన్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ, ఈ-కామర్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జూన్ 12న డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్, లాంగ్వేజ్ ప్రాసెసర్స్, మెషిన్ లెర్నింగ్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల వివరాలను కూడా యూనివర్సిటీ ప్రకటించింది. విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో సమయానికి హాజరుకావాలని అధికారులు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్ల వినియోగం పూర్తిగా నిషేధించబడినట్లు పరీక్షల నియంత్రణాధికారి స్పష్టం చేశారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# వైద్య శిబిరాలు వెలుగొందాలి






**పేదల ఆరోగ్యాలు మెరుగుపరచబడాలి.**
**వృద్ధుల సేవకు కట్టుబడి ఉండాలి.**
**క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలి.**
**వృద్ధుల ఆరోగ్యల పట్ల శ్రద్ధ చూపాలి.**
**వృద్ధుల ఆరోగ్యపరమైన సేవలో అంతులేని ఆత్మగౌరవం దాగుంటుంది.**
**ఉచిత వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి-డాక్టర్ అనితా రెడ్డి**

**విద్యారణ్యపురి జై భీమ్ న్యూస్:-**

వృద్ధులను కాపాడుకోవడం మన కర్తవ్యం అని ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ట్రిబునల్ మెంబర్ డాక్టర్ అనిత రెడ్డి అన్నారు.శనివారం అనురాగ్ సొసైటీ, వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో నేషనల్ వైస్ చైర్మన్, ఎడ్వైజర్ , కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ట్రస్ట్ సహకారంతో కేయూ పక్కన గల లార్డ్ వృద్ధ ఆశ్రమములో వృద్ధులకు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, డాక్టర్ కంటెం లక్ష్మీనారాయణ వైద్య పరీక్షలు చేసి, తగిన సూచనలు చేసి ఉచితంగా మందులను అందించారు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వృద్ధులు శరీర పరిసరాల పరిశుభ్రత పాటించా లని, ఆహారంలో ఆకుకూరలు, పప్పు దినుసులు తీసుకోవాలని వయస్సు రీత్యా మసాలా ఆహారము తీసుకో కూడదనిని, , వైద్యుల సలహాలు లేకుండా ఎటువంటి మందులు వేసుకోవద్దని అన్నారు, డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ నిరంతరం సేవా పరిచర్య కార్యక్రమంలో కొనసాగడం వల్ల వ్యక్తిగత ఆత్మ గౌరవాన్ని బలపరుచుకున్న వాళ్లము అవుతామని తెలిపారు.భయంకరమైన ఎండాకాలంలో వృద్ధుల శరీరాలు ఎండ తీవ్రతను తట్టుకోలేవని తెలుసుకొని ఉచిత వైద్య సేవా కార్యక్రమం ఏర్పాటు చేసి వాళ్ళ ఆరోగ్యల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవడం ఆనందాన్ని, సంతృప్తిని కలిగించిందని తెలిపారు.నిరంతరం వైద్య పరిచర్య సేవలు ఇలాగే కొనసాగించబడాలని పిలుపునిచ్చారు.తమ సంస్థ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వినియోగించు కోవాలని, వృద్ధులకు ఏ ఆరోగ్య సమస్యలు వచ్చినా అశ్రద్ధ చేయకుండా వైద్యుల దగ్గరకు తీసికొని వెళ్లాలని అన్నారు, వేసవి మొదలైన కారణంగా ఎక్కువ నీళ్లు త్రాగాలని సూచించారు అనంతరం వినియోగదారుల చట్టం గురించి అనితా రెడ్డి వివరించారు,మెడికల్ గా ఏదైనా మోసాలు జరిగితే వినియోగ దారుల చట్టాన్ని ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ కంటెం లక్ష్మీనారాయణ, డాక్టర్ అనితా రెడ్డి, సంస్థ నిర్వహకులు నాగరాని నరేష్,మమత, కెమిస్ట్ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ కాప్ రైటర్... యాప్‌ను ఆవిష్కరించిన సజ్జనార్

**'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు**
**అందుబాటులోకి కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్**
**10కి పైగా భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషాపరమైన ఇబ్బందులు కలగకుండా, వారి ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా 'ఏఐ కాప్‌రైటర్' అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ఏఐ కాప్‌రైటర్ యాప్‌ను హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవిష్కరించారు. అనంతరం దాని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందని అన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందని తెలిపారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్పారు. న్యాయానికి భాష అడ్డంకిగా ఉండకూడదన్న లక్ష్యంతో ఏఐ వినియోగిస్తున్నట్లు చెప్పారు. మొదట హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్ స్టేషన్‌లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లూక్లౌడ్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్లు చెప్పారు.

# మోకిల విల్లా వివాదం: హైదరాబాద్ దంపతులకు భారీ ఊరట

మోకిల విల్లా వివాదంలో బిల్డర్‌కు వినియోగదారుల కమిషన్ షాక్

వడ్డీతో కలిపి రూ.1.08 కోట్లు రిఫండ్ చేయాలని ఆదేశం

నిర్మాణం ప్రారంభించకుండా ఒప్పందాన్ని ఉల్లంఘించిన బిల్డర్

ప్రీ-లాంచ్ ఒప్పందాల్లో కొనుగోలుదారుల హక్కులపై కీలక తీర్పు

బాధితులకు రూ.3 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఉత్తర్వులు



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లో విల్లా కొనుగోలు చేసిన దంపతులకు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ భారీ ఊరటనిచ్చింది. నగర శివార్లలోని మోకిల సమీపంలో ఓ విల్లా ప్రాజెక్టులో నిర్మాణం ప్రారంభించకుండా ఒప్పందాన్ని ఉల్లంఘించిన బిల్డర్‌కు గట్టి షాకిచ్చింది. కొనుగోలుదారులకు చెల్లించిన పూర్తి మొత్తం రూ.1.08 కోట్లను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశిస్తూ కీలక తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌కు చెందిన కోకా శ్రీకృష్ణపాత్రులు, ఆయన భార్య రంగారెడ్డి జిల్లా, శంకరపల్లి మండలం, మోకిలలోని 'సార్క్ ప్రైమ్ నార్త్ మెడోస్-2' ప్రాజెక్టులో ఓ విల్లాను బుక్ చేసుకున్నారు. 2,600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ విల్లా కోసం వారు మొత్తం రూ.1.08 కోట్లు చెల్లించారు. 2021 మార్చిలో బిల్డర్‌తో ఒప్పందం చేసుకున్న ఈ దంపతులు, 2022 నాటికి పూర్తి మొత్తం చెల్లించారు. ఒప్పందం ప్రకారం 36 నెలల నిర్మాణ కాలపరిమితి, 6 నెలల గ్రేస్ పీరియడ్‌తో కలిపి 2024 సెప్టెంబర్ నాటికి విల్లాను అప్పగించాల్సి ఉంది. అయితే, గడువు సమీపిస్తున్నా బిల్డర్ కనీసం నిర్మాణ పనులు కూడా ప్రారంభించలేదు. దీంతో బాధితులు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన కమిషన్, బిల్డర్ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. నిర్మాణ పనులు ప్రారంభించకపోవడానికి సరైన కారణాలు చూపలేదని, హెచ్ఎండీఏ అనుమతులు లేదా ఇతర సమస్యలపై ఆధారాలు సమర్పించలేదని పేర్కొంది. ఏకపక్ష ఒప్పందాలతో వినియోగదారులను నిరవధికంగా వేచి ఉండేలా చేయడం సరికాదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, దంపతులకు అసలు మొత్తం రూ.1.08 కోట్లను 12 శాతం వడ్డీతో పాటు తిరిగి చెల్లించాలని బిల్డర్‌ను ఆదేశించింది. అంతేకాకుండా, మానసిక వేదనకు గురిచేసినందుకు రూ.3 లక్షల నష్టపరిహారం, కేసు ఖర్చుల కింద మరో రూ.15,000 చెల్లించాలని తీర్పు ఇచ్చింది. జస్టిస్ డా. జి. రాధా రాణి నేతృత్వంలోని బెంచ్ ఇచ్చిన ఈ తీర్పు, ప్రీ-లాంచ్ ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టే గృహ కొనుగోలుదారుల హక్కులకు మరింత బలాన్ని చేకూర్చిందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# "పంజా" విసిరితే పుట్టగతులుండవు

**ఆదర్శవంతులను అపనిందల పాలు చేసే కుట్రలు మానాలి.**
**నిరంతర కష్టబోతులపై నిలువెత్తు కుట్రలు సహించేది లేదు.**
**ఒకే ఒక్క కమిటీపై లెక్క లేనన్ని దుష్ప్రచారాలు.**
**అబద్ధపు ప్రచారాలు ఎవరి మేలు కోసం.**
**తెలుగు విభాగంపై పదేపదే వార్తలు రాస్తున్న అజ్ఞాత శక్తి ఎవరు.**
**ఎవరు పసిగడతలేరని అనుకోవడం మూర్ఖత్వం.**
**త్వరలో అసాంఘిక శక్తుల బండారం బయటపడబోతోంది.**
**డి ఆర్ పంజాల శ్రీధర్ పై దుష్ప్రచారం సహించరానిది.**




**హైదరాబాద్ జై బీమ్ డెస్క్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో అజ్ఞాత శక్తుల ఆగడాలు పెరిగిపోతుండడం వల్ల విశ్వవిద్యాలయంలోప్ నిజాయితీగా నిబద్ధతతో పనిచేసే అధికారుల మనోభావాలు పూర్తిగా దెబ్బతినే ఆస్కారం ఉందని విశ్వవిద్యాలయ సమాజం భావిస్తుంది.కాకతీయ విశ్వవిద్యాలయంలో నెలకొల్పబడిన ప్రభుత్వ కార్యాలయాలలో లెక్కలేనంతమంది వాళ్లకు ఉన్నటువంటి అవసరాలను బట్టి,వాళ్లకు ఏర్పడినటువంటి సమస్యలను బట్టి అధికారులను కలుసుకుంటూ సమస్యల పరిష్కారం పట్ల వివరణలు,సహాయాలు కోరే ఆస్కారాలు విశ్వవిద్యాలయ చట్టం కల్పించిన హక్కులో భాగమని భావించాల్సి ఉంటుంది.గత కొంతకాలంగా కాకతీయ విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగానికి చెందిన మంథని. శంకరయ్య అనే తెలుగు (కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్) అధ్యాపకుని పై యూనివర్సిటీ అధికారులు కమిటీ వేయడం కమిటీ నివేదికలో భాగంగా డాక్టర్ ఫెలోషిప్ ఆధారంగా అతడు పొందుకున్న కాస్తంత అదనపు సొమ్మును విశ్వవిద్యాలయానికి తిరిగి చెల్లించాలంటూ అధికారులు పలుమార్లు నోటీసులు ఇవ్వడం జరిగింది.నోటీసుల ద్వారా అధికారులు నిర్ణయించిన సొమ్మును తిరిగి చెల్లించుటకు సదరు అధ్యాపకుడు మనస్ఫూర్తిగా అంగీకరిస్తూ తనకు ఉన్నటువంటి ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఇన్స్టాల్మెంట్స్ రూపంలో చెల్లించుటకు అవకాశం కల్పించాలని విశ్వవిద్యాలయ అధికారులను దయతో కోరగా అతని కోరికకు అనుగుణంగా విశ్వవిద్యాలయ అధికారులు సదరు అధ్యాపకునికి వెసులుబాటు కలిపించడానికి నిర్ణయం తీసుకుంటున్న సందర్భంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో తప్పుడు వార్తలకు మూలపురుషుడైన వ్యక్తి తప్పుడు ప్రచారాలతో విశ్వవిద్యాలయాన్ని తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు సమాచారాలతో కూడిన వార్తలు రాయడంలో కేంద్రం బిందువుగా మారి అసాంఘిక,అజ్ఞాతశక్తిగా ఎదిగి కాకతీయ విశ్వవిద్యాలయంలో పరిపాలన అధికారిగా కొనసాగుతున్నాడని విశ్వవిద్యాలయం ఎప్పుడో పసిగట్టింది.తనను ఎవరు పసిగట్టడం లేరు అంటూ గమనించిన సదరు అజ్ఞాతశక్తి తెలుగు విభాగ అధ్యాపకుడు విశ్వవిద్యాలయ అధికారుల నిర్ణయానికి కట్టుబడి ముందుకు నడుస్తున్న సందర్భంలో సదరు అధ్యాపకుడు 2 లక్షల రూపాయలు నాన్ టీచింగ్ ఉద్యోగికి ఇచ్చాడంటూ అసత్య ప్రచారం చేయడమే కాకుండా రెండు లక్షల రూపాయల మూట ముట్టగానే మాట మార్చిన పంజా అంటూ టీచింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న (డిఆర్) డిప్యూటీ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్ ను ఉద్దేశిస్తూ సంభోదించినట్లుగా ఉన్నాయని విశ్వవిద్యాలయ ఉద్యోగ సమాజం తీవ్రంగా హెచ్చరిస్తుంది.వాస్తవ అవాస్తవాలను కనుక్కోకుండా,వివరణ కోరకుండా,ఆధారాలను పసిగట్టకుండ,అసలు ఏం జరిగిందో పరిగణలోనికి తీసుకోకుండా విశ్వవిద్యాలయ అభివృద్ధి నిర్మాణం కోసం నిరంతరం కష్టపడుతున్న డిఆర్ శ్రీధర్ పై అసత్య ప్రచారాలు మానుకోకపోతే సదరు అజ్ఞాతశక్తి తీవ్రమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మేధావులు హెచ్చరిస్తున్నారు.కమిటీల రూపంలోని నివేదికలపై చర్యలు చేపట్టాల్సిన అధికారులపై అజ్ఞాత శక్తుల అనాలోచిత నిర్ణయాలతో కూడిన రాతలు నిజాయితీ కలిగిన అధికారుల మనోభావాలను దెబ్బతీస్తాయని తెలిసినప్పటికీ కావాలనే వార్తలు రాస్తూ పైగా అవినీతిపరులకు కొమ్ముకాస్తున్న విసి రిజిస్ట్రార్ పై యూజీసీకి ఫిర్యాదు అంటూ వ్యక్తిగత ఆలోచనలను విశ్వవిద్యాలయంపై రుద్దడం ఏమాత్రం సహించరాని నేరంగా పరిగణించాల్సి ఉంటుంది.సత్య దూరమైన అంశాలను పదేపదే ప్రస్తావిస్తూ అధికారుల మనోభావాలను అధికారుల నిజాయితీని అధికారుల విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్న అజ్ఞాతశక్తిని తక్షణం గుర్తించి టీచర్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద చర్యలు చేపట్టాలని విశ్వవిద్యాలయంలోని అన్ని వర్గాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి.క్రితం రోజుల ముందు మహిళలను అసాంఘిక శక్తులంటూ సంబోధించిన ఉద్యోగిని కఠినమైన శిక్షలకు పాత్రుని చేయాల్సిన అధికారులు ఇప్పటివరకు అతని ఆగడాలపై స్పందించకపోవడం ఏ విధంగా భావించాల్సి ఉంటుందో అధికారులే తెలుపాలి.ఒకరిద్దరూ కాకతీయ విశ్వవిద్యాలయంలో వాళ్ళు ఏం చేసినా వాళ్లను అడిగే నాధుడే లేరనే విధంగా ప్రవర్తిస్తుండడం ఉద్యోగ నియమాలకు పూర్తి విరుద్ధమని తెలిసినప్పటికిని కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన ఉన్నతాధికారులు వాళ్లను ఇప్పటివరకు కట్టడి చేయకపోవడం ఒక రకమైన దుర్మార్గము లాంటిదైతే పదేపదే ఒకే విభాగమైన తెలుగు విభాగంపై కసిగట్టి రాస్తున్న వార్తలపై అధికారులు లోతైన మనసు కేంద్రీకరించాల్సి ఉంటుందని మేధావులు గుర్తు చేస్తున్నారు.ఇప్పటివరకు కమిటీ నివేదిక బహిరంగంగా బయటకు రానప్పుడు అంతర్గతంలోని కమిటీ నివేదిక పత్రాలు పేపరు రూపంలో వెలుగులోనికి రావడానికి కారకులెవరు వాటిని వార్త రాయడానికి ఎవరిచ్చారో పసిగడుతూ, రెండు లక్షల రూపాయలు ఇచ్చిన వ్యక్తి ఎవరో తీసుకున్న వ్యక్తి ఎవరో అసత్యమైన ప్రచారాలతో కూడిన పేపర్ రాతల ఆధారంగా సమగ్ర విచారణ చర్యలు చేపట్టాలని విశ్వవిద్యాలయ అధికారులకు ఉద్యోగ సంఘాలు వినమ్రంగా వేడుకోవడమైనది.విశ్వవిద్యాలయంలో పనిచేస్తూ విశ్వవిద్యాలయంలో జీతం తీసుకుంటూ విశ్వవిద్యాలయం ఉన్నత అధికారుల పైనే నిందలు వేసే స్థాయికి ఎదిగిన అజ్ఞాతశక్తి ఆగడాలను అతనికి సహకరిస్తున్న మరికొంతమంది అజ్ఞాత శక్తుల కుట్రలను విశ్వవిద్యాలయ వీసీ రిజిస్ట్రార్ చేదించడమే కాకుండా చర్యలు చేపట్టాలని ఉద్యోగ సంఘాల మేధావులు కోరుతున్నారు."పంజా" అంటూ సంబోధిస్తున్న అజ్ఞాతశక్తికి విశ్వవిద్యాలయం మేధావులు హెచ్చరిస్తున్న సంగతి ఏమిటంటే డిఆర్ పంజాల శ్రీధర్ అసలు పంజా విసిరితే ఆగమైపోతావు జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్నారు.అహర్నిశలు యూనివర్సిటీ కొరకు పనిచేసే వ్యక్తులపై కుట్రలు పన్నడం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించడమైనది.


# భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర కీలకం: కేటీఆర్

**ఐసీఏఐ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్**
**చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచన**
**సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని ఆకాంక్ష**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) పాత్ర అత్యంత కీలకంగా మారుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ, చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచించారు. సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాలానుగుణంగా కృత్రిమ మేధ (ఏఐ)ని వృత్తిలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. ముమ్మందు పన్నులు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో సీఏల అవసరం చాలా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని మరవకూడదని సూచించారు.

# తిరుపతి యాత్రికులకు శుభవార్త



| Train No.17443 Tirupati - Charlapalli Weekly Express | | Train No. 17444 Charlapalli - Tirupati Weekly Express | |
|---|---|---|---|
| Days of service Thursday | Journey commencing on 28.05.2026 | Days of service Friday | Journey commencing on 29.05.2026 |

Detailed Timings & Stoppages

| Train No. 17443 Tirupati - Charlapalli Weekly Express | Arr / Dep | Stations | Arr / Dep | Train No. 17444 Charlapalli - Tirupati Weekly Express |
|---|---|---|---|---|
| 16:30 (Thu) | D | Tirupati | A | 07:30 (Sat) |
| 16.58/17.00 | A/D | Renigunta | A/D | 05.33/05.35 |
| 17.53/17.55 | A/D | Razampeta | A/D | 03.20/03.22 |
| 18.38/18.40 | A/D | Kadapa | A/D | 02.33/02.35 |
| 19.13/19.15 | A/D | Yerraguntla | A/D | 02:08/02.10 |
| 19.33/19.35 | A/D | Proddatur | A/D | 01:48/01.50 |
| 22.05/22.10 | A/D | Nandyal | A/D | 00.05/00.10 |
| 23:20/23:30 | A/D | Diguvametta | A/D | 22:40/22:50 |

**చర్లపల్లి నుంచి రెండు కొత్త వీక్లీ రైళ్లు!**
**చర్లపల్లి - తిరుపతి మధ్య రెండు కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు**
**మే 29 నుంచి చర్లపల్లి - తిరుపతి మధ్య రెగ్యులర్ సర్వీస్ ప్రారంభం**
**ఇటీవలే ప్రారంభమైన చర్లపల్లి - తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్**
**తిరుమల యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ కీలక నిర్ణయం**
**తిరుచానూరు సర్వీసును ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణించే యాత్రికులకు, ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ శుభవార్త అందించింది. తెలంగాణ నుంచి తిరుమల వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి తిరుపతి ప్రాంతానికి రెండు వేర్వేరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదించింది. ఈ నిర్ణయంతో ప్రయాణికుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. చర్లపల్లి – తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17444/17443) ఇప్పటికే ప్రత్యేక రైలుగా నడుస్తున్న సర్వీసును రైల్వే శాఖ క్రమబద్ధీకరించి, చర్లపల్లి – తిరుపతి మధ్య కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా ప్రకటించింది. ఈ రైలు (నం. 17444) మే 29, 2026 నుంచి ప్రతి శుక్రవారం సాయంత్రం 4:20 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 7:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (నం. 17443), మే 28, 2026 నుంచి ప్రతి గురువారం సాయంత్రం 4:30 గంటలకు తిరుపతిలో ప్రారంభమై, మరుసటి రోజు ఉదయం 8:25 గంటలకు చర్లపల్లికి వస్తుంది. చర్లపల్లి – తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17059/17060) దీంతో పాటు, చర్లపల్లి – తిరుచానూరు మధ్య మరో కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఇటీవలే ప్రారంభించారు. మే 17న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు (నం. 17059) ప్రతి ఆదివారం రాత్రి 9:30 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి, సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుచానూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (నం. 17060) ప్రతి సోమవారం సాయంత్రం 4:00 గంటలకు తిరుచానూరులో బయలుదేరి, మంగళవారం ఉదయం 8:00 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలులో రెండు ఏసీ 2–టైర్, ఏడు ఏసీ 3–టైర్, ఏడు స్లీపర్ క్లాస్, నాలుగు జనరల్ కోచ్‌లు ఉంటాయి. ఈ రెండు కొత్త రైలు సర్వీసులు తెలంగాణ నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు, ఇతర ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.

# హైదరాబాదులో కారుతో ఢీకొట్టి న్యాయవాది హత్య!

**మాసాబ్ ట్యాంక్ సమీపంలో న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను ఢీకొట్టిన కారు**
**తొలుత హిట్ అండ్ రన్ కేసుగా నమోదు చేసిన పోలీసులు**
**వక్ఫ్ బోర్డు భూముల వివాదం నేపథ్యంలో హత్య జరిగినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించిన పోలీసులు**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ సమీపంలో న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను ఒక కారు ఢీకొట్టింది. ఆయన కారు ఎక్కుతున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన మరో కారు వేగంగా ఢీకొట్టింది. ఆ తర్వాత ఢీకొట్టిన కారు అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఖాజా మొయినుద్దీన్‌ను ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొన్ని గంటలకే మృతి చెందారు. మొదట ఈ ఘటనను పోలీసులు హిట్ అండ్ రన్ కేసుగా నమోదు చేశారు. ఆ తర్వాత పోలీసులు ఈ హిట్ అండ్ రన్ కేసుపై అనుమానాలు వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు భూముల వివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఖాజా మొయినుద్దీన్ స్నేహితుడు అడ్వకేట్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, రెక్కీ నిర్వహించి అతనిని కారుతో ఢీకొట్టి హత్య చేశారని ఆరోపించారు. నెంబర్ ప్లేట్ లేని కారుతో ఢీకొట్టారని వెల్లడించారు. మలక్‌పేటలోని వక్ఫ్ ఆస్తులు, భూములకు సంబంధించి ఇద్దరితో వివాదం కొనసాగుతున్నట్లు తెలిపారు. గతంలో కూడా నిందితులు ఆయనకు హాని తలపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. వీరిద్దరిపై ఖాజా మొయినుద్దీన్ గతంలో హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాడు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు రిమాండుకు తరలించారు. ఆయన చనిపోవడానికి కొద్దిసేపటి ముందు తనతో మాట్లాడారని తెలిపారు. ఆయన ఎక్కువగా వక్ఫ్ భూముల తగాదా కేసులను వాదిస్తారని తెలిపారు.

# ‘పెద్ది’ చిత్రంపై ఎగ్జిబిటర్ల అల్టిమేటం.. బండ్ల గణేశ్ కీలక విజ్ఞప్తి

**పర్సంటేజీ ప్రకారం అయితేనే సినిమాలు ప్రదర్శిస్తామన్న ఎగ్జిబిటర్లు**
**పెద్ది సినిమా విడుదల సమయంలో అందరూ ఏకతాటిపై ఐ నిలబడదామని బండ్ల గణేశ్ విజ్ఞప్తి**
**సినిమా బాగుంటేనే పరిశ్రమపై ఆధారపడిన వేలాది కుటుంబాలు బాగుంటాయని వ్యాఖ్య**
**ప్రస్తుతం పరిశ్రమకు బ్లాక్ బస్టర్ హిట్ అవసరమన్న బండ్ల గణేశ్**


హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణలో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో పర్సంటేజీ ప్రకారం అయితేనే సినిమాలను ప్రదర్శిస్తామని నైజాం ఎగ్జిబిటర్లు అల్టిమేటం జారీ చేసిన నేపథ్యంలో ప్రముఖ నటుడు, సినీ నిర్మాత బండ్ల గణేశ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా కీలక పోస్టు పెట్టారు. సినిమా పరిశ్రమ కష్టకాలంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలుగు పరిశ్రమకు బ్లాక్ బస్టర్ హిట్ అవసరమని అభిప్రాయపడ్డారు. సినిమా బాగుంటేనే పరిశ్రమపై ఆధారపడిన వేలాది కుటుంబాలు బాగుంటాయని అన్నారు. కాబట్టి ‘పెద్ది’ సినిమా విషయంలో పెద్ద మనసుతో సినిమా పరిశ్రమకు చెందిన వారమంతా ఏకతాటిపై నిలబడదామని విజ్ఞప్తి చేశారు. ఇటీవల సినిమా పరిశ్రమలో బాక్సాఫీస్ పరిస్థితులు, థియేటర్ సమస్యలు తదితర అంశాలపై చర్చలు జరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ విభేదాలు, వ్యక్తిగత అభిప్రాయాలను పక్కన పెట్టి పరిశ్రమ బాగు కోసం ఆలోచన చేద్దామని కోరారు. ఒక మంచి సినిమా బ్లాక్ బస్టర్ అయితే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, సినీ కార్మికులందరికీ నమ్మకం వస్తుందని అన్నారు. కాబట్టి పర్సంటేజీ విషయమై అందరూ సామరస్యంగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. కనీసం ‘పెద్ది’ చిత్రం విడుదల వరకైనా ఎవరు కూడా వివాదాలు, రాజకీయ అంశాల జోలికి వెళ్లకూడదని, ఈ చిత్రం సాఫీగా విడుదలయ్యేలా సహకరించాలని కోరారు.

# తెలుగు రాష్ట్రాల్లో గాలివాన బీభత్సం... ముగ్గురి మృతి

**ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం**
**ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం**
**సత్యవరంలో కొబ్బరిచెట్లు నేలకూలి ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కూలీలు**




హైదరాబాద్, జై భీమ్ న్యూస్

గత కొన్నిరోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే శనివారం తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం అల్లకల్లోలం సృష్టించింది. గాలివాన బీభత్సం కారణంగా ఏపీలో ఇద్దరు, తెలంగాణలో ఒకరు మృత్యువాత పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంట పాటు గాలి, వాన రావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రమణయ్యపేట, ముకుందరాజుపేట, దోసలపాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, దొంకాడ, చినదొడ్డిగల్లు, కాగిత జాతీయ. రహదారి వంటి గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి. సత్యవరం గ్రామంలో కొబ్బరిచెట్లు నేలకూలి తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడి ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. గాలుల ప్రభావంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మామిడి, అరటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో భారీ ఈదురుగాలులకు తలుపులమ్మ తల్లి లోవ ఆలయ మార్గంలో కారుపై చెట్లు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు. మరోవైపు, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం గోవిందాయిపల్లిలో పిడుగుపాటుకు ఒక గొర్రెల కాపరి మృతి చెందాడు. అచ్చంపేటలో భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసిపోయింది.

# అల్లు అర్జున్ తనయుడికి ఆర్సీబీ స్టార్ ప్లేయర్ గిఫ్ట్

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుటుంబాన్ని కలిసిన క్రికెటర్ వెంకటేష్ అయ్యర్**
**అల్లు అర్జున్ కుమారుడు అయాన్‌కు జెర్సీని బహుమతిగా అందించారు**
**సంతకం చేసిన జెర్సీని అందుకుని మురిసిపోయిన అయాన్**
**ఈ ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుని ఆనందం వ్యక్తం చేసిన బన్నీ**




హైదరాబాద్, జై భీమ్ న్యూస్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్ హైదరాబాద్‌లో టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ కుమారుడు అల్లు అయాన్‌కు ఒక ప్రత్యేకమైన బహుమతిని అందించి సర్‌ప్రైజ్ చేశాడు. తాను ధరించే ఆర్సీబీ జెర్సీపై సంతకం చేసి అయాన్‌కు బహూకరించాడు. ఈ అనూహ్యమైన బహుమతికి అల్లు అర్జున్ కుటుంబం ఎంతగానో సంతోషించింది. ఈ ఆనందకర క్షణాలకు సంబంధించిన ఫొటోలను అల్లు అర్జున్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. వెంకటేష్ అయ్యర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. “ప్రతిభావంతుడైన యువ భారత క్రికెటర్ వెంకటేష్ అయ్యర్ గారిని కలవడం చాలా ఆనందంగా ఉంది. అల్లు అయాన్‌కు ప్రత్యేకంగా సంతకం చేసిన జెర్సీని బహుమతిగా ఇచ్చినందుకు అతడికి నా ప్రత్యేక ధన్యవాదాలు. మీ భవిష్యత్ ప్రయత్నాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆత్మీయ శుభాకాంక్షలు” అని అల్లు అర్జున్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# హైదరాబాద్‌లో దుకాణం తెరిచిన ముంబై ‘శివ్ సాగర్’

**ముంబైకి చెందిన ప్రఖ్యాత శివ్ సాగర్ రెస్టారెంట్ హైదరాబాద్ రాక**
**జూబ్లీహిల్స్‌లో తమ తొలి అవుట్‌లెట్‌ను ప్రారంభించిన యాజమాన్యం**
**ముంబై స్టైల్ పావ్ భాజీ, ఫలూదా, ఇండో-చైనీస్ వంటకాలకు ప్రసిద్ధి**
**నాలుగు దశాబ్దాలుగా ముంబైలో విజయవంతంగా నడుస్తున్న బ్రాండ్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



ముంబైలో నాలుగు దశాబ్దాలుగా ఆహార ప్రియుల మన్ననలు పొందుతున్న ప్రఖ్యాత శాకాహార రెస్టారెంట్ ‘శివ్ సాగర్’ ఇప్పుడు హైదరాబాద్ నగరంలోకి అడుగుపెట్టింది. జూబ్లీహిల్స్‌లో తమ తొలి అవుట్‌లెట్‌ను ప్రారంభించి, ముంబై స్ట్రీట్ ఫుడ్ రుచులను నగరవాసులకు పరిచయం చేస్తోంది. 1981లో ముంబైలో ప్రారంభమైన ఈ బ్రాండ్, ముంబై వెలుపల విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టింది. సాధారణంగా ఉడుపి రెస్టారెంట్లు ఇడ్లీ, దోస వంటి దక్షిణ భారత వంటకాలపై దృష్టిపెట్టే రోజుల్లో, శివ్ సాగర్.. ముంబై స్ట్రీట్ ఫుడ్‌ను మెయిన్‌స్ట్రీమ్ రెస్టారెంట్ సంస్కృతిలోకి తీసుకువచ్చి ప్రత్యేకతను చాటుకుంది. ముఖ్యంగా ఇక్కడి బాంబే స్టైల్ పావ్ భాజీ, అమూల్ చీజ్‌తో చేసే ముంబై స్టైల్ పిజ్జాలు, ఫలూదాలు, డ్రై ఫ్రూట్ మిల్క్‌షేక్‌లు, చైనీస్ భేల్ వంటి ఇండో–చైనీస్ వంటకాలకు ఎంతో పేరుంది. ఈ సందర్భంగా బ్రాండ్ ప్రతినిధి శ్రీధర్ ఎస్. పూజారి మాట్లాడుతూ.. “హైదరాబాద్ వైవిధ్యమైన రుచులను ఆదరించే నగరం. అందుకే మా విస్తరణకు జూబ్లీ హిల్స్ సరైన ప్రదేశమని భావించాం. ముంబైలో మాకు లభించిన ఆదరణ, కస్టమర్ లాయల్టీని ఇక్కడ కూడా సంపాదించడమే మా లక్ష్యం” అని తెలిపారు. ముంబై నాస్టాల్జియాను గుర్తుచేసే ఈ రెస్టారెంట్, హైదరాబాద్ ఫుడ్ లవర్స్‌కు ఒక సరికొత్త అనుభూతిని అందించనుంది.

# లండన్ వెళ్లొచ్చినా సైకో తత్వం పోలేదు: అనగాని సత్యప్రసాద్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

“గొడ్డలి పార్టీ అధ్యక్షుడు” కొత్తగా తాను అమాయకుడినని, అహింసావాదినని మాట్లాడుతున్నారని, కానీ ఆయన చరిత్ర, ఆయన పూర్వీకుల చరిత్ర ఏమిటో ప్రపంచమంతటికీ తెలుసని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన చేసిన దారుణాలు, హత్యల గురించి రాయలసీమలో ఏ గడపను అడిగినా చెబుతారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి అడిగితే కతలు కథలుగా వివరిస్తారని, అలాంటి రాజారెడ్డి పోలికలు తనకు వచ్చాయని గర్వంగా చెప్పుకున్న వ్యక్తి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు అని ఆయన విమర్శించారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తన వ్యాపారానికి అడ్డొచ్చిన పరిటాల రవితో సహా ఎంతోమందిని హతమార్చిన చరిత్ర ఆయనదని అనగాని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలు చేసి, హత్యలు చేసి వారిపై దొంగతనం కేసులు పెట్టించిన చరిత్ర వాళ్లదని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల పాలనలో చంద్రయ్య లాంటి పార్టీ విధేయులను కూడా పార్టీ మారమని గొంతుకోసి చంపారని, అమర్‌నాథ్ గౌడ్, సుధాకర్ వంటి ఎందరో బలైపోయారని గుర్తుచేశారు. ఈ సైకో చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు కళ్లారా చూశారని అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఆ సమయంలో చాలా సిగ్గుగా అనిపించింది: నాగార్జున

**ఐదో తరగతి చదువుతున్నప్పుడు డ్రామాలో ఆడవేషం వేయించారన్న నాగార్జున**

**అందరూ ఎగతాళి చేయడంతో సిగ్గనిపించిందని వెల్లడి**

**సినిమాల్లో నటించమని తన అన్నయ్య సూచన చేశాడన్న నాగార్జున**



తాను ఐదో తరగతి చదువుతున్నప్పుడు ఒక డ్రామాలో ఆడవేషం వేయించారని, అప్పుడు అందరూ తనను చాలా ఎగతాళి చేశారని ప్రముఖ సినీ నటుడు నాగార్జున అన్నారు. ఆ సమయంలో తనకు చాలా సిగ్గుగా అనిపించిందని పేర్కొన్నారు. నాగార్జున సినిమా పరిశ్రమకు వచ్చి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన తన సినీ ప్రయాణం గురించి చెప్పుకొచ్చారు. తాను నటుడిని అవుతాననే చెప్పే ఆనవాళ్లు తన బాల్యంలో ఏవీ లేవని అన్నారు. తనకు మూడు సంవత్సరాలు ఉన్నప్పుడే హైదరాబాద్‌కు వచ్చేశామని తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదివానని, కానీ స్టార్ హీరో నాగశ్వరరావు కొడుకును అనే ప్రత్యేక శ్రద్ధ ఏమీ ఉండేది కాదని అన్నారు. తాను సగటు విద్యార్థిని అని, చదువులో మొదటి ఇరవై స్థానాల్లో ఉండేవాడినని అన్నారు. ఆడవేషం వేసినప్పుడు తనను ఎగతాళి చేయడంతో తాను మళ్లీ డ్రామాల జోలికి వెళ్లలేదని పేర్కొన్నారు. సుడిగుండాలు చిత్రంలో 30 సెకన్లు మాత్రమే కనిపించే చిన్న పాత్ర వేశానని, తాను మేకప్ వేసుకోవడం అదే మొదటిసారి అన్నారు. చదువు పూర్తయ్యాక ఏడాదిన్నర పాటు అమెరికాలో ఉన్నానని అన్నారు. అక్కడే సెటిల్ అవుదామని ఎప్పుడూ అనుకోలేదని వెల్లడించారు. ఇక్కడకు వచ్చి ఏదైనా వ్యాపారం చేద్దామనుకున్నానని, అప్పుడు ఏదైనా లైసెన్స్ కావాలంటే ఏడాది సమయం పట్టేదని అన్నారు. అందుకే తాను ఫిల్మ్ ప్రొడక్షన్‌లోకి దిగానని చెప్పారు. అప్పుడే తన అన్నయ్య వెంకట్, తనను సినిమాల్లో నటించమని సూచించాడని పేర్కొన్నారు. అప్పటి వరకు తనకు నటన మీద ఆసక్తి లేదని, కానీ అన్నయ్య చెప్పాక ఆలోచించానని తెలిపారు. 1986లో మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలైందని, అది మంచి విజయం సాధించినప్పటికీ విమర్శలు వచ్చాయని అన్నారు. తనను నాన్న గారితో పోల్చి చూడటంతో విమర్శలు వచ్చాయని అన్నారు. సినిమాల్లో జీన్స్ వేసుకోవడం తనతోనే ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు.

# మళ్లీ తెరపైకి కావ్య, అనిరుధ్ పెళ్లి వార్త.. ప్రచారంలో నిజమెంత?

**సన్‌రైజర్స్ ఓనర్ కావ్య మారన్, సంగీత దర్శకుడు అనిరుధ్ పెళ్లి వార్తలు వైరల్**

**ఇరువురి కుటుంబ సభ్యులు వివాహానికి అంగీకరించినట్లు ప్రచారం**

**విదేశాల్లో వివాహం.. చెన్నైలో రిసెప్షన్‌కు ఏర్పాట్లు అంటూ వదంతులు**


**గత ఏడాది నుంచి వీరిద్దరి మధ్య సాన్నిహిత్యంపై రూమర్స్**

**ఇప్పటివరకు ఇరు కుటుంబాల నుంచి లేని ఎలాంటి అధికారిక ప్రకటన**

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఓనర్ కావ్య మారన్‌కు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో ఆమె హావభావాలు, జట్టు పట్ల చూపే అంకితభావం ఆమెకు 'కావ్య పాప' అనే ముద్దుపేరును తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్‌తో కావ్య మారన్ త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారం కొత్తదేమీ కాదు. గత ఏడాది నుంచే కావ్య, అనిరుధ్ మధ్య సాన్నిహిత్యం ఉందంటూ వార్తలు వస్తున్నాయి. న్యూయార్క్‌లో ఇద్దరూ కలిసి కనిపించారనే వార్తలతో వీరి డేటింగ్ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. అయితే, ఇప్పుడు ఈ పెళ్లి ప్రచారం మరోసారి మరింత బలంగా తెరపైకి వచ్చింది. కొన్ని మీడియా కథనాల ప్రకారం వీరి వివాహానికి ఇరు కుటుంబాల పెద్దలు అంగీకారం తెలిపారని తెలుస్తోంది. అంతేకాదు విదేశాల్లో వీరి వివాహం జరిపి, ఆ తర్వాత చెన్నైలో స్నేహితులు, సినీ ప్రముఖుల కోసం ఘనంగా రిసెప్షన్ ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుగుతున్నాయని కూడా సమాచారం. అనిరుధ్‌కు కుటుంబపరంగా సంబంధం ఉన్న కొందరు సినీ ప్రముఖులు ఈ పెళ్లికి మధ్యవర్తిత్వం వహించారనే కథనాలు కూడా తమిళ మీడియాలో వినిపిస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై ఇప్పటివరకు అటు కావ్య మారన్ కుటుంబం నుంచి గానీ, ఇటు అనిరుధ్ వైపు నుంచి గానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కావ్య కుటుంబానికి చెందిన నిర్మాణ సంస్థల్లో అనిరుధ్ వరుసగా భారీ ప్రాజెక్టులు చేస్తుండటంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరిందని కొందరు చెబుతున్నారు. ప్రస్తుతం ఇద్దరూ తమ కెరీర్‌లలో అత్యంత బిజీగా ఉన్నారు. అనిరుధ్ పాన్ ఇండియా చిత్రాలతో దూసుకుపోతుండగా, కావ్య మారన్ క్రీడా, వ్యాపార వ్యవహారాల్లో చురుకుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారంలో నిజమెంత? ఇది కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న ఊహాగానమేనా? లేక త్వరలోనే అధికారిక ప్రకటన రానుందా? అనే విషయంపై అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.







# జిమ్‌లో శ్రియా రెడ్డి 'కర్రసాము' విన్యాసాలు

**కాలికి గాయమైనా జిమ్‌లో శ్రియా రెడ్డి కసరత్తులు**

**సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన 'కర్రసాము' వీడియోలు**

**వేగంగా కర్రలు తిప్పిన నటి**

**తన అంతర్గత శక్తిని గుర్తుచేసుకుంటూ ఎమోషనల్ పోస్ట్**

**ఆమె ఫిట్‌నెస్‌పై నెటిజన్ల ఆశ్చర్యం**

నటి శ్రియా రెడ్డి తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన కొన్ని వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాలికి గాయమై కట్టు కట్టి ఉన్నప్పటికీ ఆమె జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ కనిపించారు. కేవలం వర్కవుట్లు మాత్రమే కాకుండా ఆమె చేసిన కర్రసాము విన్యాసాలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. శ్రియా రెడ్డి మొత్తం మూడు వీడియోలను అభిమానులతో పంచుకున్నారు. మొదటి దాంట్లో ఒంటి చేత్తో కర్రను గిరగిరా తిప్పుతూ అదరగొట్టారు. రెండో వీడియోలో రెండు చేతులతో రెండు కర్రలను చాలా వేగంగా తిప్పుతూ తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇక మూడో దాంట్లో జిమ్‌లో కఠినమైన వర్కవుట్లు చేస్తూ కనిపించారు. ఆమె ఫిట్‌నెస్ పట్ల నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియోలతో పాటు శ్రియా రెడ్డి పెట్టిన పోస్ట్ నెటిజన్లను ఆలోచింపజేస్తోంది. "మళ్లీ ఫామ్‌లోకి రావడానికి ఒక్కో అడుగు వేస్తున్నా. మన బలాన్ని మనం మర్చిపోవడాన్నే 'హనుమాన్ కాంప్లెక్స్' అంటారు. జీవితం తిరిగి గుర్తుచేసే వరకు మన శక్తి ఏంటో మనకు తెలియదు. సముద్రాన్ని దాటే ముందు హనుమంతుడికి కూడా జాంబవంతుడు ఆయన శక్తిని గుర్తుచేయాల్సి వచ్చింది. మనల్ని మనం నమ్మడానికి కొన్నిసార్లు మనకూ ఒకరు కావాలి" అని ఆమె రాసుకొచ్చారు.